




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
నవంబరు 28, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# చైనా, జపాన్‌లతో పోటీపడాలి

**క్యూర్, ప్యూర్, రేర్.. 3 రీజియన్లుగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధి**

**అభివృద్ధిని ప్రతిబింబించేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ**

**విజన్ డాక్యుమెంట్ ఒక దార్శనిక పత్రం**

**'ఔటర్ తరహాలో రీజనల్ రింగ్ రోడ్డు అభివృద్ధి**

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై సీఎం సమీక్ష**



**తెలంగాణ అభివృద్ధిని ప్రతిబింబించేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు స్పష్టమైన రోడ్ మ్యాప్..పాలసీ డాక్యుమెంటులో కనిపించాలన్నారు. అభివృద్ధిలో పక్క రాష్ట్రాలతో కాదు.. చైనా, జపాన్‌లతో పోటీ పడే లక్ష్యాలతో ముందుకుపోవాలని కోరారు.**

హైదరాబాద్: రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్), పెరీ అర్బన్ రీజియన్ ఎకానమీ (ప్యూర్), రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ (రేర్) అనే మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ (విధానపరంగా క్రియారాహిత్యం) ఉండదు అని చాటి చెప్పేలా డాక్యుమెంట్ ఉండాలన్నారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్%-%2025పై మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మహ్మద్ అజహరుద్దీన్, సీతక్కతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం సీఎంఓ దీనిపై ఓ ప్రకటన విడుదల చేసింది. 'రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, యువతకు మెరుగైన ఉపాధి లక్ష్యంగా ప్రభుత్వం విజన్%-%2047కు సిద్ధమౌతోంది. అందరికీ సమాన అవకాశాలు, సమ్మిళిత అభివృద్ధే లక్ష్యంగా వచ్చే 22 ఏళ్లకి భవిష్యత్ కార్యాచరణ ఉండబోతోంది. ఫ్యూచర్ సిటీతో రాష్ట్ర భవిష్యత్‌ను కొత్త పుంతలు తొక్కించే దిశగా అడుగులు వేస్తోంది. అందుకే డిసెంబర్ 8, 9న నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌ను ఫోర్త్ సిటీలో ప్లాన్ చేసింది. విభిన్న రంగాల్లో పారిశ్రామిక అభివృద్ధికి గల అవకాశాలను వివరించటంతో పాటు వివిధ రూపాల్లో అందించే ప్రోత్సాహకాలను ప్రభుత్వం ప్రకటించనుంది. విజన్ 2047 దార్శనిక భవిష్యత్ పత్రం. రాష్ట్ర భవిష్యత్తుకు సమగ్ర మార్గరూపం. సమాన వృద్ధి, మహిళా సాధికారత, యువశక్తి,.. ఈ మూడు ప్రధాన రంగాలపై రాష్ట్ర అభివృద్ధి వ్యూహాన్ని ప్రభుత్వం ప్లాన్ చేసింది. తెలంగాణను దేశంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దడం ఈ విజన్ డాక్యుమెంట్ లక్ష్యం..' అని సీఎంఓ పేర్కొంది. 'రాష్ట్రంలో ఉన్న

(మిగతా 2వ పేజీలో)



# రేవంత్ ముఖ్యమంత్రి కాదు.. రియల్ ఎస్టేట్ ఏజెంట్

**9,300 ఎకరాల పారిశ్రామిక భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర**

**పాలమూరు బిడ్డనని చెప్పుకోవడం తప్ప, రేవంత్‌రెడ్డి ఒక్క చుక్క నీరు ఇవ్వలేదు**

**హిల్ట్ పాలసీపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రిగా కాకుండా, కేవలం రియల్ ఎస్టేట్ ఏజెంట్‌లా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గురువారం తెలంగాణ భవన్‌లో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే

(మిగతా 2వ పేజీలో)





**బతుకమ్మ కుంట వివాదంలో హైకోర్టు విచారణకు**

# హైడ్రా కమిషనర్ గైర్హాజరు

**నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తాం**

**హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు వార్నింగ్**

**త్వరలో అణు విద్యుత్తులో**

# ప్రైవేటు భాగస్వామ్యం

**:: ప్రధాని మోదీ**

**2047 నాటికి 100 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యం**

**నవకల్పనలకు, చిన్న రియాక్టర్ల తయారీకి ఊతం**



న్యూఢిల్లీ, నవంబరు 27: దేశంలో అణు విద్యుత్తు ఉత్పత్తికి ప్రైవేటు కంపెనీలకు కూడా త్వరలో అవకాశం కల్పిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు. దేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడానికి, మరియు కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి ఈ నిర్ణయం చాలా కీలకం. 2047 నాటికి నూట గిగావాట్ల అణు విద్యుత్తును ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అణువిద్యుత్ రంగంలో నవకల్పనలకు, అత్యంత ఆధునికమైన చిన్న రియాక్టర్ల తయారీకి ఈ నిర్ణయం శక్తినిస్తుందని మోదీ వివరించారు. అణు ఇంధన రంగంలో పరిశోధనలను వేగవంతం చేయడం ద్వారా భారత్ చిన్న రియాక్టర్లను రూపొందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించేందుకు ఈ నిర్ణయం దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం, భారత్‌లో అణు విద్యుత్, ఇతర న్యూక్లియర్ పరిశోధనలు పూర్తిగా ప్రభుత్వరంగంలోనే కొనసాగుతున్నాయి. 'అటామిక్ ఎనర్జీ చట్టం-1962' ద్వారా ఈ రంగంలో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యాన్ని పూర్తిగా నిషేధించారు. ఈ చట్టం స్థానంలో మోదీ సర్కారు కొత్త చట్టం తీసుకురావడం ద్వారా ప్రైవేటు రంగానికి అవకాశం కల్పించాలని

(మిగతా 2వ పేజీలో)

**హాంకాంగ్ అగ్నిప్రమాద విషాదం**

# 83మంది మృతి

**వంద సంవత్సరాల చరిత్రలో అతిపెద్ద అగ్ని ప్రమాదం**

**ఇంకా తెలియని 300 మంది ఆచూకీ**



**భవిష్యత్ యుద్ధాలకు**

# భారత సైన్యం సిద్ధం!

**మారుతున్న ప్రపంచ పోకడలకు అనుగుణంగా రక్షణ దళాలలో సమూల సంస్కరణలు తప్పనిసరి: ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది**

**పెరుగుతున్న ప్రపంచ ఘర్షణలు: సైన్యాధిపతి ఆందోళన**




**గ్రూప్-2 నియామకాలపై హైకోర్టులో**

# మధ్యంతర ఉత్తర్వులు

**సింగిల్ జడ్జి తీర్పుపై ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం స్టే**

**2019లో నియమితులైన ఉద్యోగులకు భారీ ఉపశమనం**

**నియామకాల రద్దు నిర్ణయంపై తాత్కాలిక నిలుపుదల**



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-2 ద్వారా ఎంపికై 2019లో ఉద్యోగాలలో చేరిన వారికి గౌరవ హైకోర్టులో పెద్ద ఊరట లభించింది. వారి నియామకాలను రద్దు చేయాలని ఈ నెల 18వ తేదీన సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును నిలుపుదల చేస్తూ, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం గురువారం మధ్యంతర ఆదేశాలను జారీ చేసింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. ఆ ఆరు వారాల కాలం వరకు ఈ మధ్యంతర ఉత్తర్వులు అమలులో

(మిగతా 2వ పేజీలో)



**పలు ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో**

# ఈడీ దాడులు

**తెలుగు రాష్ట్రాలు సహా దేశవ్యాప్తంగా పది రాష్ట్రాల్లో తనిఖీలు**

**సీబీఐ కేసుల ఆధారంగానే దర్యాప్తు ఆమోదాలు, సీట్ల కేటాయింపులపై ఆరా**

**అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థల ప్రత్యేక దృష్టి**

ఢిల్లీ: దేశంలోని ప్రైవేట్ మెడికల్ కళాశాలల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ప్రత్యేక దృష్టి సారించాయి. ఇందులో భాగంగా, గురువారం నాడు

(మిగతా 2వ పేజీలో)


రేవంత్ ముఖ్యమంత్రి కాదు.. రియల్ ఎస్టేట్ ఏజెంట్

9,300 ఎకరాల పారిశ్రామిక భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర

పాలమూరు బిడ్డనని చెప్పుకోవడం తప్ప, రేవంత్‌రెడ్డి ఒక్క చుక్క నీరు ఇవ్వలేదు

హిల్ట్ పాలసీపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం





హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రిగా కాకుండా, కేవలం రియల్ ఎస్టేట్ ఏజెంట్‌లా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గురువారం తెలంగాణ భవన్‌లో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే

(మిగతా 2వ పేజీలో)

# భవిష్యత్ యుద్ధాలకు భారత సైన్యం సిద్ధం!

### మారుతున్న ప్రపంచ పోకడలకు అనుగుణంగా రక్షణ దళాలలో సమూల సంస్కరణలు తప్పనిసరి: ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది

### పెరుగుతున్న ప్రపంచ ఘర్షణలు: సైన్యాధిపతి ఆందోళన

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆధునిక యుగంలో దేశాల మధ్య ఘర్షణలు తీవ్రతరం అవుతుండటం పట్ల భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆందోళన వ్యక్తం చేశారు. శాంతియుత పరిస్థితులు క్రమంగా తగ్గిపోతూ, వివాదాలు, యుద్ధాల కారణంగా ప్రపంచవ్యాప్తంగా అస్థిరమైన వాతావరణం ఏర్పడిందని ఆయన అభిప్రాయపడ్డారు. గురువారం ఢిల్లీలో సైన్యం ఆధ్వర్యంలో ప్రారంభమైన కీలకమైన 'చాణక్య డిఫెన్స్ డైలాగ్' సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రస్తుతం మనం ఎదుగుతున్న బహుళ ధ్రువ ప్రపంచంలో జీవిస్తున్నామని, అగ్రరాజ్యాల మధ్య పోటీ పెరుగుతోందని ద్వివేది వివరించారు. పూర్వపు ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో ఉన్న ద్విధ్రువ (రెండు ప్రధాన దేశాల) పోటీకి భిన్నంగా, ఇప్పుడు మరిన్ని దేశాలు ఈ రేసులో భాగమవుతున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా యాభైకి పైగా చోట్ల ఘర్షణలు కొనసాగుతున్నాయని, ఈ ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా జాతీయ భద్రత, ముందు జాగ్రత్త చర్యలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆయన ఉద్ఘాటించారు. భవిష్యత్తులో తలెత్తే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సైన్యం ఇప్పటి నుంచే సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

**నిర్ణయాత్మక శక్తిగా మారడమే లక్ష్యం**

మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా, భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా సైనిక దళాల్లో సమూలమైన సంస్కరణలు తీసుకురావాలని జనరల్ ద్వివేది సూచించారు. దేశ రక్షణలో సైన్యం ఎల్లప్పుడూ నిర్ణయాత్మక శక్తిగా వ్యవహరించేలా



తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. దేశ అభివృద్ధి, రక్షణ కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదించిన 'పంచసూత్రాలు' (5ఎస్) అయిన సమ్మాన్ (గౌరవం), సంవాద్ (చర్చ), సయోగ్ (సహకారం), సమృద్ధి (సౌభాగ్యం), సురక్ష (భద్రత) కు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. 'మార్పు కోసం సంస్కరణ: సశక్త్, సురక్షిత్ భారత్' అనే ప్రధాన థీమ్‌తో ఈ ఏడాది 'చాణక్య డిఫెన్స్ డైలాగ్' జరుగుతోంది.

# ఎంపీలు పార్లమెంటులో గళమెత్తాలి

ఒక వినతిపత్రాన్ని ఇవ్వాలి..'అని విజ్ఞప్తి చేశారు. ప్రజాభవన్‌లో గురువారం రాజకీయ పార్టీలకు అతీతంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్రం నుంచి సహకారం అందాల్సిన 12 శాఖలకు సంబంధించి 47 అంశాలపై డిప్యూటీ సీఎం ఎంపీలకు వివరించారు.

**పార్లమెంటులో గళమెత్తాలి**

'రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై పార్లమెంటులో గళం ఎత్తాలి. ప్రధాని సమయం ఇస్తే.. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఢిల్లీకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్న విషయాన్ని వివరించాలి. అసెంబ్లీలో బీసీల రిజర్వేషన్ బిల్లును పార్టీలకు అతీతంగా ఏకగ్రీవంగా ఆమోదించిన విషయాన్ని, అక్కడి నుంచి గవర్నర్‌కు, ఆ తర్వాత కేంద్రానికి బిల్లు వెళ్లాక పెండింగ్‌లో ఉన్న విషయాన్ని వివరించాలి. ఎంపీలకు ఎలాంటి సమాచారం కావాలన్నా నిమిషాల్లో అందించడానికి ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉంటుంది..'అని భట్టి తెలిపారు.

**నిధులపై ఫాలోఅప్ చేయాలి**

'కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన నిధులు, పథకాలకు సంబంధించి గతంలో లేఖలు రాశాం. ఆ లేఖలు ఢిల్లీలోని ప్రత్యేక విభాగంలో ఎంపీలకు అందుబాటులో ఉంటాయి. వాటి ఆధారంగా ఎంపీలు ఫాలోఅప్ చేయవచ్చు. డిసెంబర్ 9 నాటికి ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం. '2047 విజన్ డాక్యుమెంట్'ఆవిష్కరించనున్నాం. దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖులను, దిగ్గజ కంపెనీలను ఆహ్వానిస్తున్నాం. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను, ఎంపీలందరినీ ఆహ్వానించాలని భావిస్తున్నాం. ఆసక్తి ఉన్న ఎంపీలు పేర్లు ఇస్తే ప్రభుత్వం వేయబోయే కమిటీల్లో సభ్యులుగా నమోదు చేస్తాం. దేశంలో, ప్రపంచంలో ప్రముఖ వ్యక్తులు, సంస్థలతో ఎంపీలకు పరిచయం ఉంటే వారి వివరాలు ఇవ్వాలి. రాష్ట్ర ప్రయోజనాల కోసం వారిని కూడా గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానిస్తాం..'అని భట్టి తెలిపారు. సీఎస్ కె.రామకృష్ణారావు, పలు



శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీలు పలు అంశాలను ప్రస్తావించారు.

**700 ఎకరాలు అదనమా?**

'ఆదిలాబాద్ విమానాశ్రయం నిర్మాణం కోసం 700 ఎకరాలు అవసరం అవుతాయని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసింది. ఇప్పటికే అక్కడ 369 ఎకరాలు ఉన్నాయి. ప్రభుత్వం పేర్కొన్న 700 ఎకరాల్లో ఈ 369 ఎకరాలు అంతర్భాగమేనా..? లేక 700 ఎకరాలు అదనంగా సేకరిస్తున్నారా..?'అని ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్ ప్రశ్నించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ.. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి వెయ్యి ఎకరాలు అవసరమని ఏఏఐ లేఖ రాసిందని, అందువల్ల ఇప్పటికే ఉన్న 369 ఎకరాలకు అదనంగా మరో 700 ఎకరాల భూ సేకరణ చేయాలని చెప్పారు. వరంగల్ నగరంలో భూగర్భ డ్రైనేజీ కోసం కేంద్రానికి లేఖ రాస్తామని ఎంపీ కడియం కావ్య చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రామసహాయం రఘురామరెడ్డి, గడ్డం వంశీ, అనిల్‌కుమార్ యాదవ్ కూడా పాల్గొన్నారు.

# చైనా, జపాన్‌లతో పోటీపడాలి

అపారమైన అవకాశాలను ప్రపంచానికి తెలియజేయాలని ప్రజా ప్రభుత్వం సంకల్పించింది. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, క్వాంటమ్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు, స్టార్టప్‌లు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, పర్యాటకం, ఎగుమతులు వంటి రంగాలు రానున్న రెండు దశాబ్దాల్లో ఆర్థికాభివృద్ధికి కీలకమైనవని ప్రభుత్వం భావిస్తోంది. పారదర్శక పాలన, సులభ అనుమతులు (ఈఓడీబీ), గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు రాష్ట్రాన్ని పెట్టుబడిదారుల మొదటి గమ్యస్థానంగా నిలబెట్టనున్నాయి. ఈ బలాలే పునాదిగా మరిన్ని పెట్టుబడులను ఆకర్షించే విధంగా విజన్ డాక్యుమెంట్ ఉండబోతోంది. గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలోపేతం చేసేందుకు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేలా వ్యవసాయ కార్యాచరణ కూడా డాక్యుమెంట్‌లో భాగమౌతోంది. నెట్%–%జీరో తెలంగాణను అవిష్కరించనుంది. బ్లూ అండ్ గ్రీన్ హైదరాబాద్ లక్ష్యంగా మూసీ పునరుజ్జీవం, దీనిలో భాగంగా 2,959 చెరువులు, పార్కులు, అటవీ ప్రాంతాలను పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన రోడ్లు, సౌర విద్యుత్ వెలుగులతో విలేజ్ 2.0 లక్ష్యంతో పనిచేయనుంది..' అని సీఎంఓ వివరించింది. 'ఔటర్ రింగ్ రోడ్డు తరహాలో తెలంగాణకు మణిహారంలా రీజనల్ రింగ్ రోడ్డును అభివృద్ధి చేస్తుంది. హై%–%స్పీడ్ మొబిలిటీ కారిడార్లను నిర్మించనుంది. రీజనల్ రింగ్ రైల్, 4 ఇండస్ట్రియల్ కారిడార్లు, 11 రేడియల్ రోడ్లను నిర్మించనుంది. వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్, పెద్దపల్లి, కొత్తగూడెంలో కొత్త విమానాశ్రయాలను ఏర్పాటు చేయనుంది. హైదరాబాద్ నుంచి బందరు పోర్టు వరకు



అత్యాధునిక హైవేను నిర్మించి సీపోర్టుకు అనుసంధానం చేయనుంది. ఏటా 2 లక్షల తెలంగాణ యువతకు, లక్షమంది నిపుణులకు విదేశీ ఉపాధికి అవసరమైన నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇవ్వాలనే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాలుగా క్రీడా గ్రామాలు నిర్మితమవుతాయి. అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించటమే లక్ష్యంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, నైట్ ఎకానమీ సిటీగా హైదరాబాద్ ఇమేజ్‌ను క్రియేట్ చేయటం, బతుకమ్మ, బోనాలు, డెక్కన్ క్రాఫ్టస్ గ్లోబల్ పండుగలతో బ్రాండ్ తెలంగాణను విశ్వవ్యాప్తం చేయాలని ప్రభుత్వం సంకల్పించింది..' అని సీఎంఓ తెలిపింది.

# పలు ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఈడీ దాడులు

దేశవ్యాప్తంగా పలు వైద్య కళాశాలల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో సహా మొత్తం పది రాష్ట్రాల్లో ఈ తనిఖీలు కొనసాగుతున్నట్లు అధికారులు ధృవీకరించారు. అధికార వర్గాలు అందించిన సమాచారం ప్రకారం, కేవలం కొన్ని రోజుల క్రితం సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) నమోదు చేసిన కేసుల ఆధారంగానే ఈ ఈడీ తనిఖీలు జరుగుతున్నాయి. నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) నిర్దేశించిన ప్రమాణాలు పాటించకుండానే కొన్ని వైద్య కళాశాలలకు ఆమోదాలు (అప్రూవల్స్) లభించడం ఈ దాడులకు ప్రధాన నేపథ్యంగా తెలుస్తోంది. ఇటీవలి కాలంలో, ఈ ఆరోపణల నేపథ్యంలోనే మెడికల్ కౌన్సిల్ సభ్యులను మరియు పలు వైద్య కళాశాలల ప్రతినిధులను సీబీఐ ప్రశ్నించింది. ఈ దర్యాప్తు కొనసాగుతుండగానే, తాజాగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ ప్రత్యక్ష దాడులకు దిగడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఈడీ అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వారు పలు కీలక డాక్యుమెంట్లను పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా మెడికల్ సీట్ల కేటాయింపులు, నిధుల మళ్లింపు, మరియు నియమాలకు విరుద్ధంగా ఆమోదాలు పొందిన అంశాలపై అధికారులు ప్రధానంగా ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఈ దాడుల అనంతరం మరిన్ని కీలక విషయాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## గ్రూప్-2 నియామకాలపై హైకోర్టులో మధ్యంతర ఉత్తర్వులు

ఉంటాయని కూడా స్పష్టం చేసింది. రంగారెడ్డి జిల్లా డిప్యూటీ తహసీల్దార్ క్రాంతికుమార్‌తో సహా కొందరు ఉద్యోగులు సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ అప్పీల్ దాఖలు చేయగా, ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్‌సింగ్ మరియు జస్టిస్ జీఎం మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం దానిపై విచారణ చేపట్టింది. వాస్తవానికి, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) గ్రూప్–2 లోని వెయ్యి ముప్పై రెండు (1,032) పోస్టుల భర్తీకి 2015లో ప్రకటన విడుదల చేసింది. 2016లో పరీక్షలు నిర్వహించబడ్డాయి. అయితే, జవాబు పత్రాలను మూల్యాంకనం చేయడంలో కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా వ్యవహరించారంటూ సూర్యాపేట జిల్లాకు చెందిన భూక్యా ప్రియాంక తదితరులు 2019లో హైకోర్టులో పలు రిట్ పిటిషన్లను దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన సింగిల్ జడ్జి, డబుల్ బబ్లింగ్, వైట్‌నర్, లేదా ఎరైజర్ ఉపయోగించిన జవాబు పత్రాల మూల్యాంకనం సరైంది కాదని స్పష్టం చేశారు. కమిషన్ నియమకాలు చేపట్టిన తీరును తప్పుబట్టారు. 2019లో ప్రకటించిన ఫలితాలను చట్టవిరుద్ధమని పేర్కొంటూ రద్దు చేశారు. సాంకేతిక కమిటీ సూచనలను అనుసరించి, ఈ ప్రక్రియ మొత్తాన్ని ఎనిమిది వారాల్లో తిరిగి మూల్యాంకనం చేయాలని కమిషన్‌ను ఆదేశించారు. ఈ ఆదేశాలను నిలిపివేస్తూ తాజాగా సీజే ధర్మాసనం స్టే విధించింది. అప్పీలెంట్ల తరఫున సీనియర్ న్యాయవాది వేదుల వెంకటరమణ వాదనలు వినిపించారు. కొందరు అభ్యర్థులు చేసిన పొరపాట్ల కారణంగా నియామకమైన ఉద్యోగులందరి నియామకాలను రద్దు చేయడం సరికాదని ఆయన వాదించారు. లోపాలకు పాల్పడిన వారి పత్రాలను తొలగించినట్టు కమిషన్ పేర్కొన్నా, సింగిల్ జడ్జి దానిని పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. మరోవైపు, ప్రతివాదుల తరఫున సీనియర్ న్యాయవాది సురేందర్‌రావు వాదనలు వినిపిస్తూ, ఓఎంఆర్ షీట్లలో ఉల్లంఘన జరిగిన పత్రాలను మూల్యాంకనం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ముఖ్యమైన గ్రూప్–2 ఉద్యోగుల ఎంపిక ప్రక్రియ లోపభూయిష్టంగా జరిగినందునే సింగిల్ జడ్జి పునః మూల్యాంకనానికి ఆదేశించారని నివేదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, అప్పీలెంట్ల వాదనలో ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లుగా భావించింది. అందుకే సింగిల్ జడ్జి ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేస్తూ, కేసును వాయిదా వేసింది. తదుపరి విచారణలో టీజీపీఎస్సీతో సహా అన్ని పక్షాల వాదనలను వింటామని ధర్మాసనం స్పష్టం చేసింది.





## ఆకస్మిక తనిఖీ చేసిన సైబరాబాద్ సీ.పీ.అవినాష్ మహంతి

మియాపూర్ వార్త మిర్రర్ : తనిఖీల్లో భాగంగా మియాపూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన సైబరాబాద్ సీపీఅవినాష్ మహంతి, పలు పెండింగ్ కేసులకు సంబంధించిన ఫైల్స్ ను తనిఖీ చేసి పోలీసుల పనితీరును అడిగి తెలుసుకున్నారు.. మియాపూర్ పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేసారు. సీపీ అవినాష్ మహంతి వెంట మాదాపూర్ డీసీపీ, ఏడీసీపీ, ఎసిపి పలువురు అధికారులు ఉన్నారు...

## త్వరలో అణు విద్యుత్తులో ప్రైవేటు భాగస్వామ్యం

నిర్ణయించింది. అందుకోసం డిసెంబరు ఒకటవ తేదీ నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో లిలి'అణు విద్యుత్తు బిల్లు–2025'లిలిను ప్రవేశపెట్టబోతోంది. అణు విద్యుత్ విభాగంలో ప్రైవేటు రంగానికి అవకాశం కల్పించేలా 2025%–%26 వార్షిక బడ్జెట్‌లోనే నిర్ణయం తీసుకున్నట్లు గత ఆగస్టులో అణు ఇంధన విభాగం వెల్లడించింది. దీనితో పాటు, లిలి'న్యూక్లియర్ డ్యామేజ్‌కి పౌర బాధ్యత చట్టం–2010'లిలికి కూడా సవరణలు చేయనున్నారు. ఈ ప్రయత్నం వెనుక ప్రధాన లక్ష్యం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచడమే. ప్రస్తుతం దేశంలో అణువిద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనభై మెగావాట్లు ఉంది. దీనిని 2031%–%32 నాటికి ఇరవై రెండు వేల నాలుగు వందల ఎనభై మెగావాట్లకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా, 2070 నాటికి పూర్తిగా కాలుష్యరహిత మార్గాల ద్వారానే విద్యుత్ ఉత్పత్తి చేయాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాలను చేరుకోవడంలో ప్రైవేటు పెట్టుబడులు మరియు సాంకేతిక నైపుణ్యం చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఈ రంగంలో పెట్టుబడులు పెరిగితే, అణు విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు వేగవంతమై, దేశ ఇంధన అవసరాలు తీరడంతో పాటు, ప్రపంచ వాతావరణ లక్ష్యాలను సాధించడానికి కూడా అవకాశం ఉంటుంది. అంతరిక్ష పరిశోధనల్లో కూడా ప్రైవేటు రంగం విశేష కృషి చేస్తున్నందుకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా ప్రశంసించారు. ప్రైవేటు అంతరిక్ష పరిశోధన స్టార్టప్ సంస్థ స్కైరూట్ తయారుచేసిన దేశంలోనే తొలి ప్రైవేటు వాణిజ్య రాకెట్ విక్రం%–%ఒకటిని హైదరాబాద్‌లోని ఆ సంస్థకు చెందిన క్యాంపస్‌లో ఆయన వర్చువల్‌గా ఆవిష్కరించారు. అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వం అవకాశం కల్పించినందువల్లే స్కైరూట్ వంటి సంస్థలు వినూత్న ఆవిష్కరణలు చేస్తున్నాయని, దాదాపు మూడు వందల ప్రైవేటు కంపెనీలు ఈ రంగం భవిష్యత్తును నిర్మించే పనిలో ఉన్నాయని ఆయన కొనియాడారు. భారత ప్రైవేటు అంతరిక్ష రంగం ప్రపంచవ్యాప్త పెట్టుబడులకు గమ్యస్థానంగా నిలిచిందని మోదీ ప్రశంసించారు.

## రేవంత్ ముఖ్యమంత్రి కాదు.. రియల్ ఎస్టేట్ ఏజెంట్

జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి, కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన అనంతరం ఆయన ప్రసంగించారు. రేవంత్‌రెడ్డి హిల్ట్ పాలసీ పేరుతో మరో భారీ కుంభకోణానికి తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. మొదట మూసీ భూములు, ఆ తర్వాత రీజినల్ రింగ్ రోడ్డు, సెంట్రల్ యూనివర్సిటీ భూములపై దృష్టి పెట్టిన రేవంత్‌రెడ్డి, ఇప్పుడు హైదరాబాద్‌లోని పారిశ్రామిక భూములను దోచుకోవడంపై పడ్డారని విమర్శించారు. గతంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పారిశ్రామికవేత్తలకు చౌకగా ఇచ్చిన భూ ముల్లో, ఇప్పుడు అపార్ట్‌మెంట్లు, విల్లాలు కట్టుకునేందుకు అతి తక్కువ ధరకే అనుమ తులు ఇస్తూ రియల్ దందా చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు తొమ్మిది వేల మూడు వందల ఎకరాల (9,300) ప్రజా ఆస్తిని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తూ, కేవలం ఐదు వందల మంది కోసం ఐదు లక్షల కోట్ల రాష్ట్ర ప్రజల ఆస్తిని తాకట్టు పెడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సగం డబ్బులు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుల జేబుల్లోకి వెళుతున్నాయని మండిపడ్డారు. ఎవరి అబ్బ సొత్తని ఈ భూములను ధారాదత్తం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ పాలసీని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి గురించి మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని కేటీఆర్ గుర్తు చేశారు. వలసల జిల్లాగా పేరుబడ్డ పాలమూరులో తమ ప్రభుత్వ హయాంలో రివర్స్ మైగ్రేషన్ సాధ్యమైందన్నారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కేసీఆర్ ప్రభుత్వం తొంభై శాతం పనులు పూర్తి చేస్తే, మిగిలిన పది శాతం పనులను కూడా రేవంత్‌రెడ్డి పూర్తి చేయలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి కేవలం పాలమూరు బిడ్డనని చెప్పుకోవడం, ప్రాజెక్టులకు మామగారి పేరు పెట్టుకోవడం తప్ప, ఇప్పటివరకు రైతులకు ఒక్క చుక్క నీరు కూడా ఇవ్వలేదని కేటీఆర్ ఆక్షేపించారు. తమ ప్రభుత్వం ఇరవై నాలుగు గంటల కరెంటు ఇచ్చిన చరిత్రను గుర్తుచేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్లీ కరెంటు కోతలు, రైతుల కష్టాలు మొదలయ్యాయని విమర్శించారు. చరిత్రలో ఏ ప్రభుత్వంపైన లేనంత ప్రజావ్యతిరేకత కాంగ్రెస్‌పై ఉందని, ప్రజల వెంట తాము ఉంటే, వారే తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుంటారని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు.

## ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల అభ్యంతరకర కంటెంట్‌పై కఠిన నియంత్రణ తీసుకురావాలి

ఢిల్లీ: అంతర్జాల వేదికలు (ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు) మరియు సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి చెందుతున్న అభ్యంతరకరమైన, అసభ్యకరమైన కంటెంట్‌పై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం అంతర్జాల వేదికలు పాటిస్తున్న 'స్వీయ నియం త్రణ వ్యవస్థ' పూర్తిగా విఫలమైందని, అసలు అది ఒక బూటకం (నాటకం) మాత్ర మేనని ఘాటు వ్యాఖ్యలు చేసింది. అశ్లీలత, వేధింపులు వంటి కంటెంట్‌ను అడ్డు కోవడానికి, ప్రభుత్వం మరియు మీడియా సంస్థల ప్రభావం లేని, అత్యంత శక్తిమం తమైన, స్వతంత్ర నియంత్రణ వ్యవస్థను తీసుకురావడం అత్యవసరమని ప్రధాన న్యా యమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జె.బి. పార్దీవాలాల ధర్మాసనం స్పష్టం చేసింది. 'ఇండియా గేట్ కంటెంట్' పేరుతో అభ్యంతరకర కంటెంట్‌ను, వేధింపులను సూచించే పోస్టులు వేస్తున్నారన్న ఆరోపణలపై నమోదైన ఎఫ్.ఐ.ఆర్‌లను రద్దు చేయా లని దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.

# కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు "షేర్ ద విజన్" చేయూత

## 200 మంది బాధితులకు రూ. 8 లక్షల విలువైన నిత్యావసర సరుకులు అందజేత

సైదాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : సైదాబాద్ (హైదరాబాద్): సొంతంగా కదలలేని మెదలలేని దయనీయ స్థితిలో ఉన్న కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు దాతల చేయూత అవసరమని సేవా సంస్థ అధ్యక్షుడు నారాయణరావు అన్నారు. షేర్ ద విజన్ సంస్థ ఆధ్వర్యంలో 200 మంది కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు రూ. 8 లక్షలు విలువైన బియ్యం నిత్యవసర సరుకులను ఆయన చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. సైదాబాద్ లోని వినాయక నగర్ కమ్యూనిటీ హాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణ రావు మాట్లాడుతూ, మానవత్వంతో స్పందించే మనసున్న తన మిత్ర బృందంతో కలిసి షేర్ ద విజన్ సంస్థను ప్రారంభించి కొన్నేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనాథ విద్యార్థులు చదువు కొనసాగించేందుకు, వృద్ధాశ్రమాలకు, మానసిక దివ్యాంగులకు, నిరాశ్రయులైన నిరుపేదలకు జీవనానికి అవసరమైన నిత్యవసర సరుకులను, దుప్పట్లను, వస్త్రాలను పంపిణీ చేస్తున్నామని వివరించారు. జన్యు సంబంధమైన సమస్యతో కండరాల క్షీణత వ్యాధికి గురైన వారు ఒకరి సహకారం లేనిదే కాలు సైతం కదిలించలేని, సొంతంగా చేతితో ఆహారం తినలేని దయనీయమైన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాధికి చికిత్స లేకపోవడం, వ్యాధిని నిరోధించే బలమైన పోషకాహారం కొనుగోలు చేసే శక్తి పేదలకు లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కుటుంబాలను ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని కోరారు. తెలంగాణ మస్క్యులర్ డిస్ట్రోఫీ బాధితుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ, బాధితులకు నెలకు రూ:15,000 పింఛను పించను మంజూరు చేయాలని, కేర్




టేకర్ లను నియమించాలని, తమకు సానుభూతి కాదు, సహకారం కావాలని ప్రభుత్వాన్ని కోరారు. షేర్ ద విజన్ సంస్థ కోశాధికారి పాల్ సద్గుణ రావు, ఐఎస్ సదన్ పోలీస్ ఎస్ఐ పృథ్వీరాజ్, యాకత్ పుర ప్రాంత భాజపా నాయకుడు వీరేందర్ యాదవ్, మస్క్యులర్ డిస్ట్రోఫీ బాధితుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కత్తుల బాలకృష్ణ ప్రధాన కరవికుమార్ రవికుమార్, వినోద్ కుమార్ సతీష్ చంద్ర శివకుమార్ రమేష్ యాదవ్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో వాక్సిండో యూనిట్

## 2030 నాటికి పౌల్ట్రీ వ్యాక్సిన్ హబ్‌గా హైదరాబాద్ నగరం





శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :జంతు వ్యాక్సిన్ల తయారీలో అగ్రగామి సంస్థ అయిన వాక్సిండో హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక వ్యాక్సిన్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 2030 నాటికి హైదరాబాద్‌ను పౌల్ట్రీ వ్యాక్సిన్ తయారీకి ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.విదేశాలకు ఎగుమతి లక్ష్యంహైటెక్స్‌లో జరుగుతున్న పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పోలో పాల్గొన్న సందర్భంగా వాక్సిండో ఇండియా డైరెక్టర్ రంగారావు ఈ వివరాలను వెల్లడించారు. ఇక్కడ తయారయ్యే వ్యాక్సిన్లను దేశీయ అవసరాలతో పాటు, విదేశాలకు కూడా ఎగుమతి చేయాలన్న బృహత్తర లక్ష్యాన్ని కంపెనీ పెట్టుకుందని ఆయన తెలిపారు.కోళ్లకు సోకే కొత్త వ్యాధులు, వాటి నివారణ కోసం తమ సంస్థ ఆధునిక పరిశోధనలు నిర్వహించి, మరిన్ని నూతన వ్యాక్సిన్లను అభివృద్ధి చేస్తుందని రంగారావు స్పష్టం చేశారు.

# తాండ్ర గ్రామంలో కొత్త నాయకత్వానికి నాంది

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి భారీ ర్యాలీతో నామినేషన్

## సర్పంచ్ అభ్యర్థిగా కాయితీ ఆశాదీప్ రెడ్డి



కల్వకుర్తి, నవంబర్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన యువ నాయకుడు కాయితీ ఆశాదీప్ రెడ్డి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు ముందుగా ఆయన గ్రామం లో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గ్రామం మొత్తం ఒకటై ఆయనకు మద్దతుగా భారీ ర్యాలీగా ఎల్లికల్ గ్రామానికి పయనమైన్నారు. గ్రామ స్తులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ ర్యాలీ బ్యాండ్ భాజాలు, నినాదాలతో సందడి చేశారు.తాండ్ర ప్రజలు తండోపతండాలుగా కదిలిన విధానం గ్రామంలో ఎన్నికల వాతావరణాన్ని మరింత వేడెక్కించింది.గ్రామ

### అభివృద్ధికి ఆశాదీప్ రెడ్డి చేసిన సేవలు

గ్రామ ప్రజలు మాట్లాడుతూ..ఏ పదవి లేకున్నా మా గ్రామం అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుండే నాయకుడు ఆశాదీప్ రెడ్డి. ఆయన చేసిన సేవలు తాండ్ర రూపురేఖలు



మార్చేశాయి," అని తెలిపారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ, ప్రజల కోసం మినరల్ వాటర్ ప్లాంట్,గ్రామంలో ఎవరు మరణించినా కుటుంబాలకు ఆర్థిక సహాయం,పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం భరోసా,ముగ్గుల పోటీలు, క్రికెట్ టోర్నమెంట్లకు బహుమతులు అందించేవారు. అలాంటి యువ నాయకుడు ఇప్పుడు సర్పంచ్ గా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారని భారీ మెజారిటీతో ఆశాదీప్ రెడ్డిని గెలిపిస్తాం," అని గ్రామ పెద్దలు ప్రకటించారు.

### తన పై ప్రజల నమ్మకమే నా బలం౹ కాయితీ ఆశాదీప్ రెడ్డి

నామినేషన్ అనంతరం ఆయన మాట్లాడుతూ.. "తాండ్ర ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నాపై ఉంచిన నమ్మకంతోనే సర్పంచ్ నామినేషన్ వేసాను. ప్రజల కోసమే రాజకీయాలు. నీతి, నిజాయితీ మార్గంలో నడుస్తూ గ్రామాభివృద్ధిని నా ప్రథమ కర్తవ్యంగా తీసుకుంటాను. నా మీద విశ్వాసం ఉంచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభివాదాలు,అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, నాయకులు సుదర్శన్ రెడ్డి, అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తాండ్ర గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థులు విజయ దుందుభి మోగించాలి

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులుదోనూరు వీరారెడ్డి



సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 27( వార్త మిర్రర్) నారాయణపూర్ మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ఈరోజు భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్విరాజ్ గౌడ్ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే కాబట్టి ఆ యొక్క నిధుల కోసమే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలకు వెళుతున్నాడు కావున నిధులు ఇచ్చే కేంద్ర ప్రభుత్వ భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు డిసెంబర్ మూడో తారీకు నుండి



స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు వేయాలి కాబట్టి మన పార్టీ అభ్యర్థులందరూ అన్ని గ్రామాలలో సర్పంచులుగా వార్డు సభ్యులుగా బలమైన అభ్యర్థులను పోటీకి దింపాలని ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జగ్గలి రాజు యాదవ్ జిల్లా నాయకులు భాస్కర నరసింహ వంగరి రఘు దాసోజు వెంకటాచారి ఆత్కూరి రాములు తంగళ్ళ సత్తయ్య నందగిరి జగత్ కుమార్ కుకుడాల మహేందర్ రెడ్డి కుకుడాల మహేందర్ రెడ్డిమండల ప్రధాన కార్యదర్శిలు బండమీది కిరణ్ చిలువేరు వెంకటేష్ మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్ ఎలిజాల శీను సురువి వెంకటేష్ గౌడ్ మండల కార్యదర్శిలు జక్కర్తి నరసింహ నర్రి లక్ష్మీనరసింహ కోడూరు బీరప్ప గుండె మల్లేష్ యాదవ్ పార్టీ నాయకులు సంగిశెట్టి లక్ష్మీనారాయణ బద్దం యాదయ్య గౌడ్ వంటల గణేష్ యాదవ్ సుర్వి లింగస్వామి గౌడ్ ముత్యాల లింగస్వామి యాదవ్ సుర్వి వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు



## గుడికోట దేవాలయాన్ని సందర్శించిన శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 27

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రఖ్యాత గుడికోట దేవాలయాన్ని గురువారం కోరుట్ల శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు సందర్శించారు. విద్యార్థులకు ఆలయ కమీటీ సభ్యులు పండ్లు అందజేశారు. ఆలయ విశిష్టతను పురోహితులు మంగోలి సతీష్ శర్మ వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మచ్చ శ్రీధర్, ప్రచార కార్యదర్శి బత్తిని నిరంజన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 27జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన శివాజీ రైతు యువజన సంఘం సభ్యులు గురు వారం రోజున రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ ని కలిసి శివాజీ రెడ్డి ఫంక్షన్ హాల్ కి సిసి రోడ్డు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కుంభాల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు జిల్లాల మల్లారెడ్డి కోశాధికారి కడపటి రాజేందర్, కార్యవర్గ సభ్యులు ధమ్మ గంగారెడ్డి జిల్లాల గంగారెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నారాయణపూర్ లో తెలుగుదేశం పార్టీ మండల సర్వసభ సమావేశం

### స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి - గుమ్మడి అంజిరెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి నారాయణపురం మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ సమావేశాన్ని మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు అవ్వారి సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇంచార్జ్ గుమ్మడి అంజిరెడ్డి విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు అవకాశం ఉన్నచోట సర్పంచులుగా వార్డు మెంబర్లుగా పోటీ చేయాలని సూచించారు. పార్టీ పరంగా కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి విజయానికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాటేపల్లి వెంకటేష్ గౌడ్ ,మండల పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతి రామ్ రెడ్డి, కొలను వేణుగోపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నీళ్ల జంగయ్య, మండల తెలుగు యువత నాయకులు యర్ర మహేష్, జగదీష్,చింటూ, నర్రి నరసింహ, బొల్లెపల్లి భగవంత్, కద్దుల స్వామి, వావిళ్ళ సత్తయ్య, ముత్యాల బిక్షపతి, బొడ్డుపల్లి అంజయ్య, మొగుదాల రాములు, గట్టిల రాములు తదితరులు పాల్గొన్నారు



## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి గా ఎన్నికైన బీర్ల ఐలయ్యకు శుభాకాంక్షలు

## కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 27( వార్త మిర్రర్)

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు గా నియమితులైన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్ హైదరాబాదులో కలిసి కార్యకర్తల సమక్షంలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ బిసి బిడ్డ బీర్ల ఐలయ్య కు డిసిసి ఇవ్వడం సంతోషం వ్యక్తం చేశారు, ఆయన నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.పార్టీలో ఆయన సుదీర్ఘ అనుభవం నిబద్ధత గుర్తించి ఈ కీలక పదవి ఇవ్వడం పట్ల పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేశారు.నాయకులను ఇతర కార్యకర్తలు చూపిన అభిమానానికి ఐలయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ విజయం కోసం మీ అందరి సహకారం ఉండాలన్నారు

## నూతన గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న ప్రముఖులు..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు శ్రీనివాస్ ముదిరాజ్ నూతన గృహ ప్రవేశ వేడుకల కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , బండారు మహేందర్ ముదిరాజ్, తాండ్ర రాంచందర్ గౌడ్ , దోర్నాల రవికుమార్ గౌడ్ లతో కలిసి బండారు శ్రీనివాస్ ముదిరాజ్ మియాపూర్ గ్రామంలో నిర్మించిన నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. బండారు శ్రీనివాస్ ముదిరాజ్ దంపతుల కి ఈ సందర్భంగా వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అభివృద్ధి, శాంతి,సమృద్ధిని సూచించే చెట్టు మొక్కను బహూకరించారు. ఈ కార్యక్రమంలో వంశీ, రత్నాచారి, సతీష్, కామినేని శ్రీనివాస్, ప్రముఖ సంఘ సేవకులు బిల్డర్ శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.



## జీడిపల్లి గ్రామ అభివృద్ధి నా హామీ

### - సర్పంచ్ గా నామినేషన్ వేసిన యం.శ్రీనివాసులు (ముదిరాజ్)

కల్వకుర్తి, నవంబర్ 27 వార్త ప్రతినిధి:– జీడిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా యువ నాయకుడు యం. శ్రీనివాసులు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సమయంలో గ్రామంలోని పార్టీ కార్యకర్తలు,యువకులు, పెద్ద సంఖ్యలో ఆయనకు ఘన స్వాగతం పలికారు.నామినేషన్‌కు ముందుగా శ్రీనివాసులు గ్రామంలోని దేవాలయాలను దర్శించి, స్థానిక పెద్దల ఆశీర్వాదాలు స్వీకరించారు. సర్పంచ్ అభ్యర్థి యం. శ్రీనివాసులు మాట్లాడుతూ...జీడిపల్లి గ్రామ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం. గ్రామంలో పారిశుధ్యం, రోడ్లు, తాగునీరు, విద్య, మహిళా సంక్షేమం,సమగ్ర అభివృద్ధి చేస్తానని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి సమానంగా సేవ అందించడం నా హామీ. గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా నిజాయితీ, సమర్ధతతో పని చేస్తాను," అన్నారు.ఈ కార్యక్రమంలో పుల్లగూర్ల కృష్ణారెడ్డి,సేవకుల రాజు, జంగయ్య,తిరుపతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మన కర్మలకు పద్దెనిమిది మంది సాక్షులు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 27

చుట్టూ ఎవరూ లేనప్పుడు తప్పుడు పనులకు తెగించడం మానవ బలహీనత. కానీ.. 'నేను ఒక్కడినే కదా ఉన్నాను, నన్ను ఎవరూ గమనించడం లేదు' అని మనిషి అనుకోవటం చాలా పొరపాటు. మనిషి ఏ పని చేస్తున్నా నిశితంగా గమనించేవి మూగసాక్షులు పద్దెనిమిది ఉన్నాయి. అవి నాలుగు వేదాలు, పంచభూతాలు, అంతరాత్మ, ధర్మం, యముడు, ఉభయ సంధ్యలు, సూర్య చంద్రులు, పగలు, రాత్రి. వీటినే అష్టాదశ మహా పదార్థాలు అంటారు. ఈ మూగసాక్షులు మనిషిని అనుక్షణం నీడలా పర్యవేక్షిస్తుంటాయి. ఇవి మనలోకంలోని న్యాయస్థానాల్లో సాక్ష్యం చెప్పపోవచ్చును గాని, వీటి గమనిక నుండి మనిషి తప్పించుకోవడం సాధ్యపడదు. దీన్ని గుర్తించలేని కారణంగానే ఇవన్నీ జడ పదార్థాలేనని, సాక్ష్యం చెప్పడానికి నోరులేనివని మానవుడు భ్రమపడుతుంటాడు. ఈ మహా పదార్థాలు రహస్య యంత్రాల వంటివి. అవి మనిషి ప్రతి చర్యనూ నమోదు చేస్తాయి. ఆ నివేదికల్ని విధికి చేరవేస్తాయి. అది వాటిని కర్మలుగా మలుస్తుంది. మనిషి చేసే పనులు మంచి అయితే సత్కర్మలుగా, చెడ్డవి అయితే దుష్కర్మలుగా విధి నిర్ణయిస్తుంది. సత్కర్మలకు సత్కారాలు, దుష్కర్మలకు జరిమానాలు అమలవుతాయి. అవి ఏవో మరుజన్మకో ఆ తరువాతో ఫలిస్తాయని అనుకోకూడదు, ఈ జన్మలోనే అమలు చేయబడవచ్చు. ఇది నిరంతరాయంగా సాగిపోయే సృష్టిపరిణామక్రమం. అంతరాత్మ అనేది ఒకటుందని ప్రతి మనిషికీ తెలుసు. అది మనం చేసే పని మంచిదా? చెడ్డదా? అనే విషయాన్ని ఎప్పటికప్పుడే చెప్పేస్తుంది. కానీ ఆవేశం, కోపంతో విచక్షణ కోల్పోయిన వ్యక్తి అంతరాత్మ సలహాను కాలరాస్తాడు. అది అనర్థాలకు దారితీయటం మనందరికి అనుభవమే. ఒక్కోసారి అంతరాత్మ నిలదీస్తున్నప్పుడు పశ్చాత్తాపంతో సిగ్గుతో తలదించుకుంటాం. కానీ దీన్ని మనమెవరితోనూ పంచుకోము. అందువల్ల అంతరాత్మ అనుభవపూర్వకంగా నిజమైనప్పుడు మిగతా పది హేడు కూడా నిజమేనని గ్రహించగలగటం వివేకం. నలుగురికీ తెలిసేలా దానధర్మాలు, క్రతువులు, పూజలు నిర్వహించాలన్న కుతూహలం అవివేకం. అష్టాదశ సాక్షులు ఎల్లవేళలా గమనిస్తున్నాయంటే, ఎవరు చూడాలో వాళ్ళు చూస్తున్నట్లేగా అర్థం. ఈ ఎరుక కలిగినప్పుడు ఏ మనిషీ చెడ్డ పనులు చేయటానికి తెగించడు. ఎవరు చూసినా చూడకపోయినా మంచితనంతో, తోటి వారికి సాధ్యమయినంత సహాయం చేయాలనే సత్‌సంకల్పంతో జీవితాన్ని గడపడం ఉత్తమం. ఈ జ్ఞానం వల్ల మనిషి సాధ్యమైనన్ని మంచిపనులు చేయడానికి ప్రయత్నిస్తూ సుఖశాంతులకు నోచుకుంటాడు.

తిరుమల శంకర్



## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 27

చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ గ్రామంనికి చెందిన సర్పంచ్ అభ్యర్థి భక్కతట్ల రాధిక శ్రీశైలం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అల్మాసిపేట కిష్టయ్య,గ్రామశాఖ అధ్యక్షులు ముద్దం రమేష్ ప్రధాన కార్యదర్శి చెంచల భరత్ ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ బిఆర్ఎస్ అధ్యక్షులు బక్కతట్ల యాదగిరి ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు భక్కతట్ల లింగస్వామి, నార్లకొండ మల్లేష్,మాజీ కార్యదర్శి ఎర్ర శ్రీధర్,సీనియర్ నాయకులు చెంచల శివ, తదితరులు పాల్గొన్నారు..

## కొంతమంది కావాలని బిఆర్ఎస్ పార్టీ మీద నింద మోపడం వారి అవగాహన రాహిత్యం..

### కాంగ్రెస్ జెండా మిమ్మలను ధ్వంసం చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం

### -బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గీర్కటి నిరంజన్ గౌడ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 27

చౌటుప్పల్ మండల పరిధిలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చౌటుప్పల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ, మల్కాపురం, తూప్రాన్ పేటలో కాంగ్రెస్ జెండా దిమ్మలను కొందరు అల్లరి మూకలు ధ్వంసం చేయడాన్ని మండల బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇట్లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు ఏ రాజకీయ పార్టీకి సరైనది కాదు కొంతమంది కావాలని బిఆర్ఎస్ పార్టీ మీద నింద మోపడం వారి అవగాహన రాహిత్యం చేసిన వారి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండడం వారిని వదిలి అధికార పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీని నిందించి లబ్ధి పొందాలని అనుకోవడం సిగ్గుచేటు, ఇలాంటి నీతిమాలిన రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మి రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ గ్రంథాలయం చైర్మన్ ఊడుగు మల్లేశం గౌడ్, మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు, మాజీ సర్పంచ్లు చౌట వేణు, బచ్చు రామకృష్ణ, రమణగోని రఘు, జక్కిడి జయేందర్ రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, మెట్టు మహేశ్వర్ రెడ్డి, ఎండి ముషీర్, కొయ్యలగూడెం వెంకటేశం, వాల్లందాసు సతీష్, బాతరాజు యాదగిరి, సుర్కంటి శంకర్ రెడ్డి, ముదిగొండ వెంకటేశ, శివ, మహేష్, శివశంకర్, హరి ప్రసాద్, సాయి, చింటు, కానుగు శివ, గంట్ల నరేంద్ర సాగర్, పిల్లమరి సాయి, మున్న, ఉదరి రాకేష్, గంగాదేవి శివ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిని వాయిదా వేసింది స్మృతి మంధాన కాదంట.. ఎవరో తెలుసా?




టీం ఇండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన వివాహం తన తండ్రి అనారోగ్యం కారణంగా వాయిదా పడిన సంగతి తెలిసిందే. వివాహం రద్దు అయిన తర్వాత, కాబోయే భర్త పలాష్ ముచ్చల్ తల్లి ఒక కీలక విషయాన్ని వెల్లడించింది. స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన, సంగీతకారుడు పలాష్ ముచ్చల్ వివాహం వాయిదా పడినప్పటి నుంచి కొత్త విషయాలు వెల్లడవుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొదట్లో, స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం పెళ్లి రోజున క్షీణించిందని, ఆయనకు గుండెపోటు వచ్చిందని, ఆ తర్వాత ఆయన ఆసుపత్రిలో చేరారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత, తన తండ్రి ఆరోగ్యం కారణంగా స్మృతి మంధాన వివాహాన్ని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడైంది. ఇప్పుడు, ఈ కథలో కొత్త మలుపు వచ్చింది. సంగీతకారుడు పలాష్ ముచ్చల్ తల్లి వివాహాన్ని వాయిదా వేసింది స్మృతి కాదని, తన కొడుకు అని వెల్లడించి షాకిచ్చింది. దీని వెనుక ఉన్న ప్రధాన కారణాన్ని ఆమె వివరించింది. పలాష్ తల్లి కూడా పలాష్ స్మృతి కంటే క్రికెటర్ తండ్రికి దగ్గరగా ఉండేవాడని పేర్కొంది.పెళ్లి వాయిదా వేసింది పలాష్, స్మృతి కాదు..ఒక ఇంటర్వ్యూలో, పలాష్ తల్లి అమిత ముచ్చల్, తన కొడుకు, స్మృతి తండ్రి చాలా సన్నిహితంగా ఉండేవారని వివరించింది. అందువల్ల, స్మృతి తండ్రిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లిన వెంటనే, పలాష్ వివాహ ఆచారాలు, ఇతర ఆచారాలను ఆపాలని నిర్ణయించుకున్నాడని తెలిపింది.ఇవి కూడా చదవండిపలాష్ తల్లి మాట్లాడుతూ, "పలాష్ మామ (స్మృతి తండ్రి) తో చాలా అనుబంధం కలిగి ఉన్నాడు. స్మృతి కంటే చాలా క్లోజ్ గా ఉండేవాడు. అతని ఆరోగ్యం క్షీణించినప్పుడు, మామ కోలుకునే వరకు పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ స్మృతి కంటే ముందే నిర్ణయించుకున్నాడు" అంటూ తెలిపింది.పలాష్ సోదరి ఏమి చెప్పిందంటే? స్మృతి మంధానతో తన సోదరుడి వివాహం వాయిదా పడిన తర్వాత, ప్రముఖ గాయని పాలక్ ముచ్చల్ తన మౌనాన్ని వీడి ఇన్‌స్టాగ్రామ్‌లో పూర్తి నిజాన్ని పంచుకుంది. స్మృతి తండ్రి అనారోగ్యం కారణంగా, స్మృతి, పలాష్ వివాహం వాయిదా పడినట్లు చెప్పుకొచ్చింది. ఈ సున్నితమైన సమయంలో ప్రతి ఒక్కరూ కుటుంబాల గోప్యతను గౌరవించాలని మేము అభ్యర్థిస్తున్నాం అంటూ రాసుకొచ్చింది.¯ ఎళ్లిని వాయిదా వేసింది స్మృతి మంధాన కాదంట.. ఎవరో తెలుసా? స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన, సంగీతకారుడు పలాష్ ముచ్చల్ వివాహం వాయిదా పడినప్పటి నుంచి కొత్త విషయాలు వెల్లడవుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొదట్లో, స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం పెళ్లి రోజున క్షీణించిందని, ఆయనకు గుండెపోటు వచ్చిందని, ఆ తర్వాత ఆయన ఆసుపత్రిలో చేరారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత, తన తండ్రి ఆరోగ్యం కారణంగా స్మృతి మంధాన వివాహాన్ని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడైంది.ఇప్పుడు, ఈ కథలో కొత్త మలుపు వచ్చింది. సంగీతకారుడు పలాష్ ముచ్చల్ తల్లి వివాహాన్ని వాయిదా వేసింది స్మృతి కాదని, తన కొడుకు అని వెల్లడించి షాకిచ్చింది. దీని వెనుక ఉన్న ప్రధాన కారణాన్ని ఆమె వివరించింది. పలాష్ తల్లి కూడా పలాష్ స్మృతి కంటే క్రికెటర్ తండ్రికి దగ్గరగా ఉండేవాడని పేర్కొంది.పెళ్లి వాయిదా వేసింది పలాష్, స్మృతి కాదు..ఒక ఇంటర్వ్యూలో, పలాష్ తల్లి అమిత ముచ్చల్, తన కొడుకు, స్మృతి తండ్రి చాలా సన్నిహితంగా ఉండేవారని వివరించింది. అందువల్ల, స్మృతి తండ్రిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లిన వెంటనే, పలాష్ వివాహ ఆచారాలు, ఇతర ఆచారాలను ఆపాలని నిర్ణయించుకున్నాడని తెలిపింది.ఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.?పలాష్ తల్లి మాట్లాడుతూ, "పలాష్ మామ (స్మృతి తండ్రి) తో చాలా అనుబంధం కలిగి ఉన్నాడు. స్మృతి కంటే చాలా క్లోజ్ గా ఉండేవాడు. అతని ఆరోగ్యం క్షీణించినప్పుడు, మామ కోలుకునే వరకు పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ స్మృతి కంటే ముందే నిర్ణయించుకున్నాడు" అంటూ తెలిపింది.పలాష్ సోదరి ఏమి చెప్పిందంటే?స్మృతి మంధానతో తన సోదరుడి వివాహం వాయిదా పడిన తర్వాత, ప్రముఖ గాయని పాలక్ ముచ్చల్ తన మౌనాన్ని వీడి ఇన్‌స్టాగ్రామ్‌లో పూర్తి నిజాన్ని పంచుకుంది. స్మృతి తండ్రి అనారోగ్యం కారణంగా, స్మృతి, పలాష్ వివాహం వాయిదా పడినట్లు చెప్పుకొచ్చింది. ఈ సున్నితమైన సమయం లో ప్రతి ఒక్కరూ కుటుంబాల గోప్యతను గౌరవించాలని మేము అభ్యర్థిస్తున్నాం అంటూ రాసుకొచ్చింది.

## ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మామూలుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే



భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మామూలుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది. దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీూజాూ% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %-% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు.రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, %జీూజాూ% స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కె టింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసు కోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరించారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో %జీూజాూ% అంతర్జాతీయ స్టేడియంలో బస చేసి ప్రాక్టీస్ చేస్తారు.భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మామూలుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది. దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీూజాూ% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %-% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు.రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కె టింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసుకోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరిం చారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు.




# శ్రీలంకలో ‘పెద్ది’ సందడి

రామ్‌చరణ్ తాజా చిత్రం ‘పెద్ది’ ఫస్ట్ గ్లింప్స్‌తోనే సినీ ప్రేమికుల్లో ఆసక్తినిరేకెత్తించింది. ఈ రూరల్ స్పోర్ట్స్ డ్రామాలో రామ్‌చరణ్ మేకోవర్, ఆయన రగ్గడ్ లుక్స్ అభిమానుల్ని సర్‌ప్రైజ్ చేశాయి. ‘ఉప్పెన’ ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. తాజా షెడ్యూల్ కోసం చిత్రబృందం శ్రీలంకకు పయనమైంది. అక్కడ ఓ పాటతో పాటు కొన్ని కీలక ఘట్టాలను తెరకెక్కించబోతున్నారు. ఈ చిత్రంలో రామ్‌చరణ్ ఆటకూలీగా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన జాన్వీకపూర్ సందడి చేయనుంది. ఏ.ఆర్.రెహమాన్ సంగీతం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాణం: వృద్ధి సినిమాస్, సమర్పణ: మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, రచన-దర్శకత్వం: బుచ్చిబాబు సానా.

# నాకో బ్యాడ్ హాబిట్ ఉంది!



దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా ఏం చేసినా సంచలనమే. ‘అర్జున్ రెడ్డి’ ‘యానిమల్’ చిత్రాలతో ఫిల్మ్‌మేకింగ్, స్టోరీ ప్రజెంటేషన్ పరంగా కొత్త ఒరవడిని సృష్టించారు. ఈ స్టార్ డైరెక్టర్ ప్రస్తుతం ప్రభాస్‌తో ‘స్పిరిట్’ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. గురువారం ప్రభాస్ జన్మదినం సందర్భంగా ఆయన తాజా చిత్రాల సంగతులతో పాటు కొత్త పోస్టర్స్ అభిమానుల్ని అలరించాయి. సౌండ్‌స్టోరీ పేరుతో ‘స్పిరిట్’ చిత్రానికి సంబంధించిన ఓ ఆడియో క్లిప్‌ని రిలీజ్ చేశారు. ఇందులో కేవలం సంభాషణల ద్వారానే కథాంశం గురించి బేసిక్ డిటేయిల్స్ అందించే ప్రయత్నం చేశారు. ప్రభాస్, ప్రకాష్‌రాజ్ మధ్య చోటుచేసుకునే ఇంటెన్స్ డైలాగ్ వార్ గూజ్‌బంప్స్ తెప్పించేలా ఉంది. ఆడియో క్లిప్‌లోని సంభాషణలను బట్టి ఈ సినిమాలో ప్రభాస్ ఐపీఎస్ ఆఫీసర్ అని అర్థమవుతున్నది. అయితే ప్రవర్తన సరిగ్గా లేదనే కారణంతో రిమాండ్ ఖైదీగా జైలుకి వెళ్తాడు. అక్కడ సూపరింటెండెంట్‌గా ఉన్న ప్రకాష్‌రాజ్..ప్రభాస్‌ని ఖైదీ డ్రెస్‌ను ధరించమని ఆదేశిస్తాడు. అందుకు తిరస్కరించిన ప్రభాస్ ‘డియర్ సూపరింటెండెంట్ సార్.. చిన్నప్పటి నుంచి నాకో చెడ్డ అలవాటు ఉంది. రైట్ ఫ్రమ్ మై చైల్డ్‌వుడ్.. ఐ హ్యావ్ ఏ బ్యాడ్ హాబిట్’ అని చెప్పడం హైలైట్‌గా నిలిచింది. ఈ డైలాగ్‌ని బట్టి ప్రభాస్ క్యారెక్టర్ ధిక్కార స్వభావంతో ఉండబోతున్నదని అర్థమవుతున్నది. సినిమా గ్లింప్స్‌ని ఆడియో ద్వారా తెలియజేయడం ఇదే ప్రథమమని.. సరికొత్త ప్రయోగమిదని అంటున్నారు. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన త్రిప్తి డిమ్రి కథానాయికగా నటిస్తున్నది. ఈ పాన్ ఇండియా చిత్రం త్వరలో సెట్స్‌మీదకు వెళ్లనుంది.



# టిల్లుకి సూపర్ పవర్స్ వస్తే?

‘తెలుసు కదా’ సినిమాతో ఈ దీపావళికి గట్టిగానే సందడి చేశారు సిద్ధు జొన్నలగడ్డ. ప్రస్తుతం ఆయన చేస్తున్న సినిమా ‘బ్యాడాస్’ ‘ఇఫ్ మిడిల్ ఫింగర్ వాజ్ ఏ మ్యాన్’ అనేది ఉపశీర్షిక. ఈ బోల్డ్ టైటిల్ ఇప్పటికే చర్చనీయాంశమైంది. అయితే కథ చాలా బావుంటుందనీ, ఇది ఓ నటుడి ప్రయాణమనీ, ఇందులో తండ్రీకొడుకుల ఎమోషన్ అద్భుతంగా ఉంటుందని, ఈ టైటిల్ పెట్టడానికి బలమైన కారణమే ఉందని మేకర్స్ చెబుతున్నారు. సితార ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే.. ఈ సినిమా తర్వాత సిద్ధూ చేయాల్సిన ‘కోహినూర్’ సినిమా ప్రస్తుతానికి పక్కకు జరగడంతో ‘టిల్లూ క్యూబ్’ ఇప్పుడు చర్చల్లోకి వచ్చింది. సిద్ధు జొన్నలగడ్డకు గుర్తింపు తెచ్చిన పాత్ర ‘టిల్లు’. ప్రేక్షకులు కూడా ఆ పాత్రను బాగా ఇష్టపడ్డారు. అందుకే డీజే టిల్లు, టిల్లు స్కేర్ చిత్రాలు బ్లాక్‌బస్టర్స్‌గా నిలిచాయి. సిద్ధు మళ్లీ ‘టిల్లు’ అవతారం ఎప్పుడు ఎత్తుతాడా?.. అని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో ‘బ్యాడాస్’ తర్వాత ‘టిల్లు క్యూబ్’ని పట్టాలెక్కించేందుకు సిద్ధు రెడీ అవుతున్నారు. దీనికి సంబంధించిన టీజర్ కూడా షూట్ చేశారని తెలుస్తోంది. టిల్లుకు సూపర్ పవర్స్ వస్తే ఎలా ఉంటుంది? అనే ఐడియాతో ఈ కథ తయారు చేశారట. ఈ ఏడాది చివర్లోగానీ, వచ్చే ఏడాది ప్రారంభంలో గానీ ‘టిల్లు క్యూబ్’ మొదలయ్యే అవకాశం ఉంది.



# సౌండ్ కంట్రోల్లో పెట్టుకో..

‘సౌండ్ కంట్రోల్లో పెట్టుకో.. ఏ సౌండ్‌కి నవ్వుతానో.. ఏ సౌండ్‌కి నరుకుతానో నాకే తెలీదు కొడకా.. ఊహకు కూడా అందదూ ’ శుక్రవారం విడుదలైన ‘అఖండ2 : తాండవం’ గ్లింప్స్‌లో బాలకృష్ణ చెప్పిన పవర్‌ఫుల్ డైలాగ్ ఇది. ఈ గ్లింప్స్ మొదలవ్వడమే యాక్షన్ మోడ్‌లో మొదలైంది. వందలాది రౌడీల మధ్య ఒక్కడే బాలయ్య నిలబడి ఉన్నాడు.. అందర్నీ ఒక్కడే ఒంటిచేత్తో మట్టికరిపిస్తున్నాడు. కట్ చేస్తే.. ఆ గూండా నాయకుడికి వార్నింగ్ ఇస్తూ పై డైలాగ్‌ని తనదైన ట్కస్టైల్‌లో ఎమోషనల్‌గా చెప్పేశారు బాలకృష్ణ. వార్నింగ్ ఇస్తుండగా.. వెనుక నుంచి గుర్రాలతో అటాక్ చేయబోగా.. సడెన్‌గా వెనక్కి తిరిగారు బాలయ్య.. అంతే.. గుర్రాలు బెదిరిపోయాయి.. అడుగడుగునా బోయపాటి శ్రీను మేకింగ్ ట్కస్టైల్ కొట్టొచ్చినట్టు ఈ గ్లింప్స్‌లో కనిపించింది. బాలకృష్ణ వ్యక్తిత్వానికీ, ప్రవర్తనకూ అద్దంపట్టేలా డైలాగులు రాయడం డైరెక్టర్ బోయపాటి శ్రీను ప్రత్యేకత. ఈ గ్లింప్స్‌లో బాలయ్య చెప్పిన డైలాగ్ అలాగే ఉంది. ఇక తమన్ అయితే.. ఆర్.ఆర్.తో చెలరేగిపోయారు. ఏదేమైనా సినిమాపై మరింత అంచనాలు పెంచేలా ఈ గ్లింప్స్‌ని రూపొందించారు. మరో విశేషమేంటంటే.. ఈ గ్లింప్స్‌లో బాలయ్య కనిపించింది ‘అఖండ సికిందర్ అఘోరా’గా కాదు. సివిల్‌లో కనిపించారు. ఈ కొత్త గెటప్‌ని కూడా ఫ్యాన్స్‌కి నచ్చేలా పవర్‌ఫుల్‌గా డిజైన్ చేశారు బోయపాటి. ఇందులో కూడా బాలయ్య ద్విపాత్రాభినయం చేస్తున్నట్టు ఈ గ్లింప్స్ చెప్పేసింది. ఆది పినిశెట్టి, సంయుక్త మీనన్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కానున్నది. 14రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సమర్పణ: ఎం.తేజస్విని నందమూరి.

# అడవి నేపథ్యంలో ప్రేమకథ



రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా నటిస్తున్న చిత్రం ‘మోగ్లీ’. సందీప్‌రాజ్ దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మిస్తున్నారు. అడవి నేపథ్యంలో సాగే యూనిక్ రొమాంటిక్ డ్రామా ఇది. డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం ఈ సినిమా నుంచి ‘సయ్యారే..’ అనే తొలి గీతాన్ని ప్రముఖ సంగీత దర్శకులు యం.యం.కీరవాణి విడుదల చేశారు. కాలభైరవ ఈ పాటను స్వరపరిచారు. ఈ సందర్భంగా దర్శకుడు సందీప్‌రాజ్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో హృదయానికి హత్తుకునే భావోద్వేగాలతో పాటు చక్కటి వినోదం కూడా ఉంటుందని అన్నారు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ప్రేమకథా చిత్రమిదని నిర్మాత టీజీ విశ్వప్రసాద్ తెలిపారు. చంద్రబోస్ తన సాహిత్యంతో పాటకు ప్రాణం పోశారని, అందరు మెచ్చే వినూత్న కథాంశమిదని హీరో రోషన్ కనకాల తెలిపారు. బండి సరోజ్ కుమార్, హర్ష చెముడు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: కాలభైరవ, రచన-దర్శకత్వం: సందీప్‌రాజ్.